# అబద్ధం
# పితూరి
# అన్యాయం

శ్రీ ఎఱుకలపూడి గోపాలకృష్ణారావు

"అబద్ధా లాడవచ్చా??—"

"ఆహా—"

"...అబద్ధాలు?... ..."

"అవును! అబద్ధాలే... ...ఆడవచ్చు!"

"మఱి—'సత్యాంబల్కు'..."

"కాదన్న దెవరు?...అబద్ధాలో?."

"అదా నీ అఘోరింపు?... విను!!..."

"కొన్నింటికిదివరకె 'లైసెన్సు' ఉన్న దెఱుగుదువా??..."

"... ... ... ..."

"వారిజాక్షులందు వైవాహికములందు
ప్రాణవిత్తమాన భంగమందు
చకిత గోకులాగ్ర జన్మరక్షణమందుఁ
బొంకవచ్చు నఘముఁ బొందదధిప!"

"... ... ... ..."

"జాస్తిగా పెనుగులాడకు! ఒక డబద్ధం ఆడితే దానవల్ల ఒరులకే కష్టనష్టాలేనపుడది "అబద్ధమో— సుబద్ధమో—" ఏదైతే??—.

౨

"శాస్త్రులుగారూ!..."

"ఆఁ!"

"అదేమండీ—"

"... ... ... ..."

"మీ శిష్యులు 'సిగార్సు' కాలుస్తున్నారు."

"ఇదా...మీ కంప్లైంట్?"

"... ... ... ..."

"వాళ్ళలా చేయమన్నది నేనే."

"ఇంకేం... మాట్లాడతాను సెలవు!..."

"శిష్యన్సు! మీరు సిగార్సు పీల్చేస్తున్నారని కంప్లైంట్ జేశాడోయ్ ఓ జెంటిల్ మెన్!..."

"... ... ... ..." (చప్పుండర బాబూ! తెలియనే తెలిసిందన్న మాట...)

"నేనాయనకు సమాధానం ఏమిచ్చానను కుంటారు?..."

"... ... ... ..."

"మఱేలా! మిమ్మల్నిలా చేయమన్నది నేనేనని... ..."

"... ... ... ..."

"సిల్లీ కంప్లైంట్! మారుమాటాడకుండ పోయాడు పూర్ ఫెలో!!—"

"... ...మమ్మల్ని... బాగా నే మందలించారెండిందు మూలకంగా.."

3

"ఏమోయ్! యీ నీ మందులో వజ్రవైఢూర్యాల్జేర్చావె!..."

"చిత్తం..."

"స్వామీ! ఇది ఫక్తు 'అన్యాయం' గాదాండీ??—వెధవ "భస్మం", (రోగానికవసరం ఐందే లేండీ) మా చేతుల్తో తయార్జేశాం- అణా ఖరీదు గాదు సరిగ్గా- అదే పెట్టిబంపి అన్యాయంగ కొట్టేశారు రెండూ..."

"... ... ... ..."

"...వాడు 'డైమండ్ వర్తకుడు' ఐతే..."

"కుష్టులు మీరు మీ కేందెలుసు? ...యదార్థానికే నా రెండు స్వలాభాపేక్ష చెగాదు సుమా లాగింది!..."

"ఎందుకంటే...నమ్మి వచ్చాడు గాబట్టిగా..."

"ఔను! నమ్మి వచ్చాడు గాబట్టే నయంజేసి పంపించాను వ్యాధిబాధ..."

"చేశారను కోండి...ఇంతా చార్జి??—"

"అదా మీరనేది? విషయం జెప్పాల్సొచ్చింది, వినండి!"

వజ్రాలవర్తకుడు వాడు...డబ్బు గలవాడన్న మాటేగా- కాబట్టి మందు బిల్లు సహితం వాడికి సరిపడేట్టే ఉండాలె! ఉండదో- వాడికిక అది పనే జయనే చేయదు. ఇది ఒకతగాడొక్కడి విషయంలోనె గాదు ధనమదాంధుల కందరికి. అందుకనే 'అణాకానీ' భస్మమైనా అదే వ్యాధిగ్గావాల్సింది... అదే వజ్రవైఢూర్యాల్తో తయారైందంటే నేగాని వానికానదు- వ్యాధి నివారించదు! కాదూ?? అందువల్ల ఇలా జరిపాను, అర్థమైందా ఇప్పుడైనా??

"...అబ్బో! ఎంత ఖరీదైందిది?" అని అనుకోని సేవిస్తే నేగాని రోగం కుదర్దు!

ఇందు కింకా మీ కనుమానముందా??—

ఎందుకనా—? ఇప్పుడే అవి అమ్మి క్రయధనంతో బీదసాదలకు ఓ సంతర్పణ గావించండి! అన్యాయమో- న్యాయమో—చెప్పండి!!..."